క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: హబ్సిగూడ 11 కేవీ సైంటిస్టు కాలనీ ఫీడర్ పరిధిలోని శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామిరెడ్డి తెలిపారు. సైంటిస్టు కాలనీ, జహీర్‌నగర్, నాగేంద్రనగర్, సాయిఎన్‌క్లేవ్, హబ్సిగూడ ప్రధాన రహదారి పరిధిలో కరెంటు ఉండదన్నారు. 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్ మరమ్మతుల కారణంగా హబ్సిగూడ వివేకానందనగర్, అఖిల అపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

25న రాష్ట్ర హోమియో వైద్య విజ్ఞాన సదస్సు

ఉప్పల్: రాష్ట్ర హోమియో వైద్య విజ్ఞాన సదస్సును రామంతాపూర్‌లోని ఇందిరా ఇంపీరియా హాల్‌లో ఈ నెల 25 తేదీన నిర్వహించనున్నట్లు ఐఐహెచ్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎమ్ఎన్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు. డా.ఎస్.వేణుగోపాలచారి, ఆయుష్ కమిషనర్ ప్రశాంతి, అడిషనల్ డైరెక్టర్ డా.లింగరాజు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సదస్సులో సుప్రసిద్ధ హోమియో వక్తలు పాల్గొని తమ సందేశాలను అందిస్తారన్నారు. ఆధునిక హోమియో చికిత్స విధానాలు, కేన్సర్ వంటి వ్యాధులకు మెరుగైన చికిత్సలు, అత్యవసర సమయాల్లో గుండెపోటుతో రోగి పరిస్థితులపై చర్చించనున్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నందికంటి శ్రీధర్

గౌతంనగర్: ఇందిరా నెహ్రూనగర్‌లో శుక్రవారం నందికంటి శ్రవణ్‌కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముత్తూట్ ఎం.జార్జ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని నందికంటి శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా సేవలను విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, ప్రవీణ్, జీవన్‌రెడ్డి, హరిశంకర్, జంగయ్య, యాదగిరి, సానాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ తాళ్లబస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక కార్యకర్త సాయిబాబు ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, సుబ్రహ్మణ్యం, సూర్యకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పీవీఎన్ కాలనీలో రూ.17 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. యూజీడీ మంచినీటి పైపులైన్ల నిర్మాణం పూర్తయిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ, సంపత్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము వృథా

ఘట్‌కేసర్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల పేదల సొమ్మును వృథా చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు చలువాదీ ప్రవీణ్‌రావు విమర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సమయానికి వేతనాలు, ఆసరా లబ్ధిదారులకు పెన్షన్లు ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం గాలిలో మేడలు కడుతోందని, ధనిక ప్రభుత్వం అంటూనే రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారన్నారు. రాష్ట్రంలో మృతి చెందిన రైతుల కుటుంబాలను పరామర్శించకుండా ఇతర రాష్ట్రాల్లో మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం తెలంగాణ రైతులను అవమానించడమేనన్నారు.

‘ప్లేట్’ ఫిరాయిస్తే శిక్ష పడుద్ది..!

- మొదట కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తాం..
- ఆ తర్వాత కోర్టులో హాజరుపరుస్తాం..
- ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలి
- లేదంటే జైలుశిక్ష కూడా పడే అవకాశం..
- రూల్స్ పాటించకుంటే కఠినంగా వ్యవహరిస్తాం



ఉప్పల్ చౌరస్తాలో వాహనాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఉప్పల్: వాహనదారులు నంబర్ ప్లేట్ ఫిరాయిస్తే పోలీసులు జరిమానా విధిస్తున్నారు. పదేపదే చెప్పినా వినకుంటే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని హెచ్చరిస్తున్నారు. నంబర్ ప్లేట్లను స్టైయిలిష్‌గా మార్చినా, నంబర్ కనబడకుండా చిన్న లెటర్స్‌తో ప్లేట్ బిగించుకున్నా, అసలు ప్లేటే లేకుండా రోడ్లపైకి వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపైకి వస్తే సహించేది లేదని, వారిపై కఠినంగా ఉండాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు నంబర్ లేని వాహనదారులపై కొరడా ఝులిపిస్తున్నారు.

జైలుశిక్ష కూడా పడే అవకాశం..

నంబర్ లేని వాహనాలపై తిరుగుతూ సీసీ కెమెరాలకు చిక్కకుండా నేరాలు చేస్తున్నారని, అందువల్ల వీరిపట్ల కఠినంగా వ్యవహరించాలని సీపీ ఆదేశించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు రాచకొండ పరిధిలో నంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని వారిపై 60 వేల కేసులను బుక్ చేసినట్లు సమాచారం. సరైన నంబర్ ప్లేట్ లేకుండా మొదటిసారి పట్టుబడితే వారికి నంబర్ ప్లేట్ అక్కడే బిగించి ఇస్తారు. అందుకు అయ్యే ఖర్చులను వాహనదారులే భరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. రెండోసారి పట్టుబడితే జరిమానా, మూడుకన్నా ఎక్కువసార్లు పట్టుబడితే కోర్టుకు పంపతున్నట్లు తెలిపారు. జైలుశిక్ష, జరిమానా లేకపోతే ట్రాఫిక్ విధులు నిర్వహించేలా శిక్షను ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దాదాపు 40 వాహనాలను నిలిపి వాటికి నంబర్ ప్లేట్స్ బిగించి హెచ్చరించి పంపారు.



స్టైయిలిష్ నంబర్ ప్లేట్ ఉన్న కారు యజమానికి కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్

“ నంబర్ ప్లేట్స్ అమర్చుకోవాలి

వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా రోడ్డుపైకి రావొద్దని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. ఆర్టీఏ నిబంధనల ప్రకారమే నంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని, స్టైల్ కోసం చూస్తే జరిమానా తప్పదన్నారు. కొన్ని సమయాల్లో వాహనాన్ని సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అలా కాకుండా విధిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని అన్నారు. హెల్మెట్ తప్పనిసరి, ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్‌లను వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా రోడ్డుపైకి వస్తే ఎవరినీ వదిలి పెట్టేదిలేదన్నారు.

– అశోక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

వడ్డెర ఆత్మ గౌరవ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించాలి



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం ప్రతినిధులు

ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేటాయించిన ఆత్మగౌరవ భవనాల నిర్మాణం ట్రస్ట్‌లకు కాకుండా ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరుతూ వడ్డెర కులస్తుల ప్రతినిధులు శుక్రవారం మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతి ప్రతాన్ని అందజేశారు. ఉప్పల్ భగాయత్‌లో వడ్డెర కులస్తులకు ఎకరా స్థలంతో పాటు భవనం నిర్మాణానికి రూ.కోటి కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ట్రస్టు చైర్మన్‌కు బాధ్యతలు అప్పజెప్పడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం వడ్డెర ఫెడరేషన్ ద్వారా భవనాన్ని నిర్మించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. మంత్రికి వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండుగుల రాజ్యలక్ష్మీ, ఎత్తారి మారయ్య, పల్లపు మోగిలి, శ్రీనివాస్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



మౌలాలిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



ఎమ్మెల్యేను కలిసిన ప్రేరణసాయి కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి: డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, నెహ్రూనగర్, ఆర్‌కెహెచ్ స్ట్రీట్- 3, 4 కాలనీల్లో రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించే పలు అభివృద్ధి పనులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలే ఎజెండాగా తీసుకొని రాజకీయాలకు తావులేకుండా అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సునీల్‌కుమార్, నాయకులు అమీనుద్దీన్, ఆదినారాయణ, ఇబ్రహీం, కాలనీవాసులు శ్రీనివాస్, శివాజీ, లోహిత్‌రెడ్డి, రాజారెడ్డి, దివాకర్, వెంకటేష్, పాండురంగాచారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు

మల్కాజిగిరి: గుండె ఆపరేషన్ ఉన్న చిన్నారికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి చేయూత అందించారు. మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ బర్సాపేట్‌కు చెందిన ఐదు సంవత్సరాల ప్రేరణసాయికి గుండె ఆపరేషన్‌కు అవసరమయ్యే రూ.4 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు కావడంతో నిమ్స్‌లో శస్త్ర చికిత్స విజయవంతమైంది. శుక్రవారం వారు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన విజయలక్ష్మీకి శుక్రవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, మేకల ముత్యంరెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తూ..

హబ్సిగూడ: చిలుకానగర్ బొడ్రాయి మూడో వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని బొడ్రాయి కమిటీ సభ్యులు శుక్రవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ కన్వీనర్ జల్లి మోహన్, కో-కన్వీనర్స్ ఈరెల్లి రవీందర్‌రెడ్డి, గుడి మధుసూదన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, రవీందర్, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి



వినాయక్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ, బీజేపీ నాయకులు

మౌలాలి: మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్ కాలనీలో కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మీ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, బీజేపీ నేతలతో కలిసి గడపగడపకూ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజల వద్ద నుంచి అద్భుత స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయికృష్ణ, ఉమామహేశ్వరి, అంజలి, మల్లేష్, విజయలక్ష్మీ, ఆనంద్, శ్రీనివాస్, సర్వేష్, తిరుమల దేవి, సుశీల, లత, కవిత, సాయి సురేష్, సోమనాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల కబ్జాదారులపై చర్యలు తీసుకోండి



సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా

మల్కాజిగిరి: రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌కు వెళ్లే రోడ్ల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఫుట్‌బాల్ గ్రౌండ్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పరిరక్షణ కోసం ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న పలువురు శుక్రవారం సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చినా కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం గతంలో పరిరక్షణకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం నాయకులు బైరి రమేష్, తారా సత్యం, రవికాంత్, కృష్ణమూర్తి, రాజేశ్వర్, బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీసీకి వినతిపత్రం అందజేశారు.

ఈద్గా వద్ద అభివృద్ధి పనులు షురూ..



ఐజీకాలనీ ఈద్గాలో నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొంతు

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీలోని ఈద్గాలో సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన పనులను శుక్రవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రారంభించారు. ఈద్గాలో ప్రార్థనలు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని ఐజీ కాలనీ ఈద్గా ప్రతినిధులు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థలాన్ని పరిశీలించిన ఆయన నిర్మాణం చేపట్టేందుకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రార్థన చేసుకునేందుకు అనువైన గోడతో పాటు షెడ్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. సాధ్యమైన త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు బాషా, నజీర్, అలీ, ముస్తాక్, తన్వీర్, నజీర్, ఫరూఖ్, జాఫర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు బొడిగె ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త చెరువును పరిరక్షించాలి

అల్వాల్: అల్వాల్‌లోని కొత్త చెరువును పరిరక్షించాలని అల్వాల్ సర్కిల్ నాయకులు డిమాండ్ చేశారు. చెరువు కబ్జాను నిరసిస్తూ చెరువు వద్ద ప్లకార్డులను ప్రదర్శించారు. నాయకులు మాట్లాడుతూ చెరువుకు ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ చేయకపోవడంతో వ్యర్థ పదార్థాలు, నిర్మాణ వ్యర్థాలతో నింపుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చెరువు కనుమరుగైందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపి, కృష్ణారెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, శేఖర్, వెంకటేష్, అనిల్, వినయ్, మహేష్, శ్రీనివాస్, ఉదయ్, సంతోష్‌గౌడ్, మల్లికార్జున్‌యాదవ్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు



ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి



సాయినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్

మల్లాపూర్: భూగర్భ డ్రైనేజీ ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు, సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. శుక్రవారం నాచారం డివిజన్ పరిధిలోని సాయినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. త్వరలోనే నాలాలో పేరుకుపోయిన పూడికను తొలగించి సమస్యను పరిష్కరిస్తామని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ లింగారావు, సీవరేజ్ సూపర్‌వైజర్ రాకేష్, సాయినగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, మల్లేష్‌రావు ఉన్నారు.

ఉప్పల్ అడ్మిన్ ఎస్ఐ వెంకటరెడ్డి పదోన్నతిపై బదిలీ



ఎస్ఐ వెంకటరెడ్డిని సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అడ్మిన్ ఎస్ఐగా పని చేస్తున్న వెంకటరెడ్డి సీఐగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయనను గురువారం రాత్రి ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి సహచర ఉద్యోగులు పూల మాల వేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

అభివృద్ధే ప్రధాన ఏజెండా



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన ఏజెండా అని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ బ్రహ్మపురికాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని క్రాంటాక్టర్‌ని ఆదేశించారు. ఏఈ శ్రవంతి, వర్క్ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, పీఆర్, ప్రవీణ్, బేతాల మల్లేష్ సురేష్‌పాల్, రాపోలు శ్రీను. ఉమేష్, హరి పాల్గొన్నారు.

అక్రమ సెల్లార్ నిర్మాణదారులకు షాక్



అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలో అక్రమంగా సెల్లార్లు నిర్మిస్తున్న నిర్మాణదారులకు జీహెచ్ఎంసీ అధికారులు షాక్ ఇచ్చారు. కానాజీగూడలో నిర్మాణం చేపట్టిన నిర్మాణదారుడికి పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో సెల్లార్ గుంతలో వ్యర్థాలు నింపి నిర్మాణదారుడికి షాకిచ్చారు. అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టీపీఎస్ విజయ్ హెచ్చరించారు.

వస్త్ర ప్రదర్శనకు స్పందన



సికింద్రాబాద్: ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హాల్‌లో ఏర్పాటు చేసిన కృతి వీవజ్ అండ్ క్రాఫ్ట్స్ వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేనేత ప్రదర్శన నిర్వాహకురాలు శ్రీలత యలమంచిలి మాట్లాడుతూ... వేసవి, వివాహ, ప్రత్యేక సందర్భాల్లో ధరించడానికి అనుగుణంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక కలెక్షన్స్, వివిధ రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్ ఆకర్షణీయమైన డిజైన్లతో పాటు నగరానికి చెందిన ప్రముఖ జ్యువెలరీ షోరూం వసుంధర జువెలర్స్ వారిచే బంగారు, వజ్రాల అభరణాలు, హైదరాబాద్ మేలిమి ముత్యాల నగలు మగువలు దోచే విధంగా ఉన్నాయన్నారు. ఎగ్జిబిషన్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ధరించడానికి అనువైన కాటన్ దుస్తులు, వివాహ, ప్రత్యేక సందర్భాలలో ధరించే విధంగా సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌తో పాటు ఉప్పాడ, కళంకారి, మంగళగిరి, వెంకటగిరి, పోచంపల్లి చీరలు, చందేరి సిల్క్, రాజస్థాన్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్ చీరలు, భగల్పూర్ సిల్క్ చీరలు, బెంగాల్ కాటన్ చీరలు, కాశ్మీర్, లక్నోచికన్ చీరలు, బనారస్ చీరలు, కాంతావర్క్ చీరలు, డిజైనర్ సూట్స్, బ్లౌజులు, జైపూర్ బెడ్ షీట్లు, బ్లాక్ గాజులు వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శన మరో ఈనెల 25 వరకు మాత్రమే కొనసాగుతుందని తెలిపారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ



అల్వాల్: డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఓల్డ్ అల్వాల్ మంగాపురం కాలనీలోని వాసిరెడ్డి వెంకట సునీల్ మెమోరియల్ సేవాశ్రమంలో జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి కో కన్వీనర్ మల్లికార్జున్‌గౌడ్, సంతోష్‌గౌడ్, దండుగుల వెంకటేష్, కృష్ణారెడ్డి, శేఖర్, కార్తీక్‌గౌడ్, మల్లికార్జున యాదవ్, గోపి, అనిల్, బాబి పాల్గొన్నారు.

భవిష్యత్‌లో రోబోటిక్స్ పాత్ర కీలకం



మల్లాపూర్: భవిష్యత్‌లో రోబోటిక్స్ పాత్ర కీలకం కానున్నందని ఏఐసీ టీహబ్ సీఈఓ రాజేష్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అటల్ ఇన్నోవేషన్ సెంటర్, ఓమ్ని ట్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ సంయుక్త ఆధ్వర్యంలో టెక్నాలజీ, రోబొటిక్స్ పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టెక్నాలజీని ఏవిధంగా వినియోగించుకోవాలి, రోబోటిక్స్ ఏ పనులు చేస్తాయో విద్యార్థులకు వీడియోలను చూపించారు. కార్యక్రమంలో ఓమ్ని ట్రిక్స్ సీఈఓ ఉదయ్ చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెల్సన్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657